# మేళ్లచెరువు శివాలయం హుండీ లెక్కింపు

## మిర్యాలగూడ డివిజన్ పి.ఏదుకొండలు పర్యవేక్షణలో




మేళ్లచెరువు/ హుజూర్నగర్ డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సమర్పించిన కానుకల హుండీలను మిర్యాలగూడ డివిజన్ పరిశీలకులు పి.ఏడుకొండలు పర్యవేక్షణలో హుండీ లను తెరిచి లెక్కించగా మూడు నెలలకు గాను వచ్చిన ఆదాయం 2,08,705/ కార్తీక మాసంలో వివిధ పూజ టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయం 2,05,402/ మొత్తం కలిపి4,14,014/ రూపాయలు వచ్చినట్లు శివాలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఇట్టి హుండి లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ రేవియేషన్ కమిటీ చైర్మన్ శాగంరెడ్డి శంబిరెడ్డి,రేవియేషన్ కమిటీ సభ్యులు కమతం.సత్యనారాయణ, ఓరుగంటి. నరసింహారావు, కర్నాటి.సత్యనారాయణరెడ్డి, శాగంరెడ్డి.గోవిందరెడ్డి, చిన్నఎ౦గం.చిన్నబాబు, సుంకరబోయిన.చందర్రావు,మామిడి.గణేష్, గ్రామ పెద్దలు కాకునూరి.భాస్కర్రెడ్డి, కటకం. కేశవరావు,కే.పూర్ణచంద్రరావు, ఆరేటి. వెంకటలక్ష్మి,సేవా సమితి సభ్యులు హుజూర్నగర్ బృందం వారు,అర్చకులు కొంకపాక.శివ విష్ణువర్ధన్ శర్మ,శివధనంజయ శర్మ , ఆలయ సిబ్బంది కూన్రెడ్డి .కొండారెడ్డి, లంకెల .నరసింహారెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిభిరం వాల్ పోస్టర్లు, కరపత్రములు ఆవిష్కరణ



చెన్నూరు డిసెంబర్04(వుదయం ప్రతినిధి): చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తేది.10/12/2024 మంగళవారం నాడు నిర్వహించే ఉచిత వైద్య నేత్ర చికిత్స శిబిరమునకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రములు బుధవారం చెన్నూరు పట్టణం లోని జగన్నాత ఆలయంలో క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి, కార్యదర్శి లయన్ గర్రెపల్లి వెంకట నర్సయ్య, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్ ఐ క్యాంపు చైర్ పర్సన్ లయన్ రత్న భాస్కర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఫర్ ఐ క్యాంప్స్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్,లయన్ నూక శంకర్, లయన్ సిరంగి సంపత్, లయన్ సల్లూరి శంకర్, లయన్ గోడిశెల సంపత్ రెడ్డి, లయన్ పడమటింటి పురుషోత్తం, తుమ్మ పాల్ల సమక్షంలో ఆలయ పురోహితులు మోహనాచారి, అనిల్ చారి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది.క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా 210 పైగా దేశాలలో అనేక సేవా కార్యక్రమాలు నిత్యం జరుగుచున్నాయి. 320%+% జిల్లా లోని చెన్నూరు లయన్స్ క్లబ్ ద్వారా అనేక సమాజిక సేవా కార్యక్రమాలు చేయుటకు నిశ్చయించుకున్నాము. దానిలో భాగంగా తేది. 10.12.2024 మంగళవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు చెన్నూరు పట్టణంలోని సాయి రాం ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరము రావలసిందిగా కోరారు. చెన్నూరు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.



# జీడిమెట్ల లో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలు...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాల కో- ఆర్డినేటర్ ఇంచార్జి డా.పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు గడిచిన సం.కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆరు గ్యారెంటీలలోని రైతుభరోసా, మహిళ ఉచిత బస్సు, గృహజ్యోతి వంటివి ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న కాలంలో మహాలక్ష్మి వంటి మిగితా గ్యారెంటిలాలను కుడా అమలు చేస్తుంది రేవంత్ సర్కార్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగయ్య, మధుసూదన్ రెడ్డి, నర్సింగ్ రావు, సతీష్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బేకు.పవని, సుజాత యాదవ్, లక్ష్మి, నాగమణి, భవాని , లక్ష్మి యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత.. .ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దవంగర, డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి):ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం తొర్రూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాల నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలోని చెందిన వివిధ గ్రామాలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 13మంది లబ్ధిదారులకు సుమారు 4,25,500రూ,, విలువగల ఛేక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు.. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు, రాబోయే రోజుల్లో అనేక సంక్షేమా పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. కార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ చేర్మెన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనువాస్, సర్దెండి సుధాకర్,
పుణ్య నాయక్, యూత్ ఉపాధ్యక్షులు పబ్బతి సంతోష్,యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్,వివిధ గ్రామల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు..

## బీసీల సమర శంఖారావం సదస్సును విజయవంతం చేయాలి...బిసి డాక్టర్స్ ఫోరం కన్వీనర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి): ఈనెల11,12 తేదీలలో ఢిల్లీలో జరిగే బీసీల సమర శంఖారావం సదస్సును విజయవంతం చేయాలని బీసీ డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చాడు.బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో డిల్లీలో జరుగు జాతీయ సెమినార్, ధర్నాను విజయవంతం చేయాలని,దేశంలో జరుగనున్న జనగణనతో పాటు కులగణన చేయాలని, ఇతర సామాజిక సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు.అనంతరంసదస్సు, ధర్నాకు సంబంధించిన పోస్టర్ను బీసీ నాయకులతో కలిసి హైదరాబాదులోని ఎల్బీనగర్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బుధవారం రోజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టిన విధంగానే కేంద్ర ప్రభుత్వం కూడా జనగణనతో కులగణన చేపట్టాలని , ఓబీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న వివక్షను విడనాడి విద్యా , ఉద్యోగాలలో జనాభా పరంగా ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.అనంతరం సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వము ఓబీసీల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని , దేశ జనాభాలో 60 శాతం పైన ఓబీసీ జనాభా ఉన్నారని, వారికి అన్ని రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

# అభయారణ్యాన్ని తిలకించిన యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్



జన్నారం,డిసెంబర్ 4(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కవ్వాల్ అటవీ అభయారణ్య ప్రకృతి అందాలను యూట్యూబ్ ఇన్ఫ్లులెన్సర్ అంజి మామ తిలకించారు.బుధవారం ఉదయం ఆయన జన్నారం మండలంలోని గోండుగూడ అటవీ ప్రాంతంలోని అభయారణ్యాన్ని తిలకించారు.ఈ సందర్భంగా ఆయనకు అటవీ అధికారులు అభయారణ్య విశిష్టత,ప్రకృతి అందాలను దగ్గరుండి చూపించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ విజయలక్ష్మి ...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 4,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏ పి అర్ ప్రణీత్ ప్రణవ్ యాంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ వారు వృద్ధులు, మహిళలు, వికలాంగుల సౌకర్యార్థం ఎలక్ట్రిక్ వాహనమును ఏర్పాటు చేయగా ఈ వాహనాన్ని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షబ్బీర్ అలీ తో కలిసి 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్బంగా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ వృద్ధులకు, మహిళల సౌకర్యార్థం కొత్త ఆలోచనతో ముందుకు వచ్చి ఆదర్శవంతంగా నిలిచిన అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు సునీల్ రెడ్డి, విజ్ఞాన్ రెడ్డి, భార్గవిరెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండుగగా అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు.

### అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆలయ పరిసర ప్రాంతం.

### పడిపూజ దాతలుగా మాదరపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు.



నర్సంపేట డిసెంబర్04(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి చేపట్టిన అష్టా భిషేకాలు కన్నులపండుగగా జరిగాయి.అలాగే మహాదివ్య పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా ట్రస్ట్ భాద్యులు మాదరపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మహాదివ్య పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు.నర్సంపేట ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ముందుగా ఆలయంలో ఆలయ కమిటీ ,పడిపూజ దాతలు, అన్న ప్రసాదదాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పదునెట్టాంబడి వద్ద కలశాలతో పూజలు చేశారు.ఈనేపథ్యంలో అయ్యప్ప స్వామి మూలవిరాట్టు విగ్రహానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చందనం,విభూది, కళాశాభిషేకం, పంచామృత అభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి. వివిధ రకాల అభిషేకాలు చేపట్టగా అక్కడికి వచ్చిన మాలాదారులు, భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం మహా దివ్యపూజలో పడునెట్టాంబడిపై కర్పూర జ్యోతులు వెలిగించగా అయ్యప్ప స్వామి నామస్మరణతో అయ్యప్పస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు మారు మ్రోగింది.పడిపూజల పాల్గొన్న అయ్యప్పస్వాములతో అభిషేకాలు నిర్వహించారు.నర్సంపేట అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి పూజ విధానంలో మన్ననలు పొందుతున్న ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా అయ్యప్పస్వామికి నిర్వహిస్తున్న నేపథ్యంలో ట్రస్ట్ కమిటీ పడిపూజకు హాజరైన మాలాదారులతో అభిషేకాలు చేయించగా భక్తిసముద్రంలో మునిగితేలారు. అన్నదాతలుగా మాదారపు రాజ్యలక్ష్మి చంద్రశేఖర్, ఇరుకు స్వరూప కోటేశ్వర్ రావు, మాదారపు సరస్వతి రవీందర్, మహాదేవ ఇండస్ట్రీస్ యాజమాన్యం పాలకుర్తి శ్రీనివాస్, రాజ్ కుమార్, వేమిశెట్టి రమాదేవి శ్రీనివాస్, ఓమా సంధ్యారాణి కరుణాకర్,డికొండ చంద్రకళ సమ్మయ్య, వీరమనేని శ్రీలత నారాయణరావులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు వజినపెల్లి శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు వంగేటి గోవర్ధన్,శ్రీరాముల ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,భూపతి లక్ష్మీనారాయణలు,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి, రాజేంద్రప్రసాద్ రెడ్డి, కందుల శ్రీనివాస్ గౌడ్, మల్యాల వినయ్ కుమార్ గుప్తా, భరత్ కుమార్,పూల శ్రీదర్,భీరం రవీందర్ రెడ్డి,జూన్నూరి చంద్రమౌళి,గురుస్వాములు నంజీవరావు,బొట్ల నాగరాజు,యాదగిరి,రాయసాబ్,అంకూస్ గౌడ్,ఆలయ సిబ్బంది దేశి రాము,తదితరులు పాల్గొన్నారు.

# నాస్ ( నేషనల్ అచీవ్మెంట్ సర్వే) పరీక్ష కేంద్రాన్ని తనికి చేసిన అధికారులు



బాసర డిసెంబర్ 04 ( వుదయం ప్రతినిధి) బాసర మండల కేంద్రంలోని స్థానిక శ్రీ నాగభూషణ విద్యాలయంలో బుధవారం నిర్వహించిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఎగ్జామ్ ను అబ్జర్వర్ సీ బి ఎస్ ఈ ఢిల్లీ శ్రీ సందీప్ బన్సల్ గారు పరీక్ష కేంద్రాన్ని తనికి చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షను చాలా పకడ్బందీగా నిర్వహించారని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.వీరితో పాటు శ్రీమతి సిద్ద పద్మ గారు ఏ సీ జి ఈ (డీఈవో ఆఫీసు నిర్మల్) కూడా పరీక్ష కేంద్రాన్ని తనికి చేశారు. ఆ తరువాత బాసర అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి తిర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట ఏంఈవో మైసాజి మరియు శ్రీ నాగభూషణ విద్యాలయం ప్రిన్సిపాల్ బాబురావు, పీ ఆర్ టి యూ రాష్ట్ర అధ్యక్షులు కొక్కుల గంగాధర్, సీ ఆర్ పి మహేష్, ఉపాద్యాయులు సందీప్, సంతోష్, అమీర్ ఖాన్ లు పాల్గొన్నారు.

## ఉద్యోగాల కోసం మోసగాళ్ల వలలో పడకండి

నిజామాబాద్ అర్బన్, డిసెంబర్04(వుదయం ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో వైద్యులు, ఎంఎల్హెచ్పి, స్టాఫ్ నర్స్, ఫార్మాసిస్ట్, ఏఎన్ఎం, వివిధ ఉద్యోగాల నియామకానికై జరుగుతున్న ఎంపిక ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా జరుగుతోందని డిఎంహెచ్ఓ రాజశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశావాహులకు కొందరు అపరిచితులు ఫోన్ చేసి డబ్బులు ముట్ట చెప్పితే ఉద్యోగం వస్తుందని ఆశలు రేకెత్తిస్తున్నారని, అలాంటి మోసగాళ్ల వలలో పడ వద్దని హెచ్చరించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ,



బెజ్జూర్ డిసెంబర్ 4 (వుదయం ప్రతినిధి)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్: చింతలమానపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం 73 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మార్వో భూమేశ్వర్, మాజీ సర్పంచ్లు భిక్షపతి, వసీఖాన్, రాకేష్, దిగంబర్, బాలకృష్ణ, రాజారాం, కిష్టయ్య, తిరుపతి, శేఖర్, వెంకటేష్, రమేష్, సంతోష్, శ్యామ్ సుందర్, సంజీవ్, రుషి, బాపు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందువులపై దాడి కి నిరసనగా ర్యాలీ





సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి టౌన్ డిసెంబర్04(వుదయం ప్రతినిధి): బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హింసకాండము మరియు దాడులను నిరసిస్తూ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సంగారెడ్డి లో భారీ ర్యాలీని నిర్వహించి హిందువుల యొక్క నిరసనను తెలియజేశారు.
అనంతరం సంగారెడ్డి జిల్లా డిఆర్ఓ గారికి మెమొరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో తంగడపల్లి అప్ప గారు శివాయోగి శివాచార్యా గారు, సులుగుంటి సిద్ధేశ్వర్ గారు,మల్లికార్జున్ గారు, కొంకా రాజేశ్వర్ గారు , పోలీస్ సంతోష్ కుమార్ గారు మరియు అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు

